# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 285 సోమవారం 7- 04 - 2025 పేజిలు : 08 వెల : 5 www.telanganamuchatlu.in


## సామాన్యుడి ఇంట్లో సీఎం రేవంత్ భోజనం..




**తెలంగాణ ముచ్చట్లు :** భద్రాది కొత్తగూడెం: జిల్లాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఇవాళ (ఆదివారం) భద్రాద్రి రామయ్య కల్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కల్యాణ మహోత్సవానికి హాజరైన ముఖ్యమంత్రి.. స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. వేడుక అనంతరం బూర్గంపాడు మండలం సారపాకలో పర్యటించారు. అక్కడ సన్నబియ్యం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లారు సీఎం రేవంత్ రెడ్డి. భూరం శ్రీనివాసరావు అనే లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులతో కలిసి ఆయన భోజనం చేశారు. ముందుగా రేవంత్ రెడ్డికి స్థానిక మహిళలు మంగళహారతులు ఇచ్చి ఇంట్లోకి ఆహ్వానించారు. అనంతరం సదరు కుటుంబంతో కలిసి భోజనం చేశారు సీఎం. ఈ సందర్భంగా శ్రీనివాసరావు కుటుంబ యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సన్న బియ్యం ఎలా ఉన్నాయంటూ ఆరా తీశారు. దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు తీసుకునేందుకు ఆసక్తి చూపేవాళ్లం కాదని, ఇప్పుడు సన్నబియ్యం ఇస్తుండడంతో కుటుంబానికి ఉపయోగకరంగా ఉందని సీఎం ఎదుట శ్రీనివాసరావు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వారితో ఫొటోలు దిగిన రేవంత్ రెడ్డి అక్కడ్నుంచి వెళ్లిపోయారు. కాగా, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నేతలు, అభిమానులు పెద్దఎత్తున సారపాక గ్రామానికి చేరుకున్నారు. తమ అభిమాన నేతను చూసి సంతోషం వ్యక్తం చేశారు.



# దేశంలోనే మొట్ట మొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ

**తెలంగాణ ముచ్చట్లు :** అటు విద్య, ఇటు రైతు సంక్షేమం. ఒకేసారి రెండు అంశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. సీఎం తీసుకున్న నిర్ణయాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు వరంగా మారనున్నాయి. శ్రీరామ నవమి వేళ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సీఎం రేవంత్ పలు వరాలు ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేశారు. మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు ప్రకటించారు. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేయాలనే డిమాండ్ చాలాకాలంగా ఉంది. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో అంతర్జాతీయ ఖ్యాతి లభించనుంది. ప్రభుత్వ నిర్ణయంతో దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు కాబోతోంది.సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపుదిద్దుకోనుంది. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వేర్వేరు కోర్సుల అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది. ఎర్త్ సైన్సెస్ వర్సిటీలో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం లాంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు కల్పించే అరుదైన అవకాశం లభించనుంది.ఇక సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణానికి గాను సవరించిన అంచనా బడ్జెట్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకం, సీతమ్మ సాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టు అంచనాలను పెంచే అంశంపై ఇటీవల మంత్రివర్గంలో చర్చ కొనసాగింది. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని 2016 ఫిబ్రవరి 18న 7,926 కోట్ల అంచనాతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన అనుమతులను ఇచ్చింది. అనంతరం ప్రాజెక్ట్‌లో మార్పులు చేపట్టారు. సీతారామ ఎత్తిపోతల పథకంలోనే సీతమ్మ బ్యారేజీని కూడా చేర్చారు. దీంతో 2018 ఆగస్టులో ప్రాజెక్ట్ అంచనాలను 13 వేల 57 కోట్ల రూపాయలకు సవరించారు. ప్రస్తుతం ఆ అంచనాలను 19 వేల 324 కోట్ల రూపాయలకు సవరించారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో 4 లక్షల 15 వేల 621 ఎకరాలకు సాగు నీటిని, మరో 3 లక్షల 89 వేల 366 ఎకరాలను స్థిరీకరించేందుకు చేపట్టిన ఈ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

## కంచ గచ్చిబౌలి భూములపై కేటీఆర్ సంచలన లేఖ..



**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థుల అపూర్వ పోరాటాన్ని తక్కువ చేసి చూపించే కుట్ర చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేసీఆర్ అన్నారు. విద్యార్థుల పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తోందని మండిపడ్డారు. కంచ గచ్చిబౌలి భూములను శాశ్వతంగా కాపాడు కుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. యూనివర్శిటీ తరలింపు, ఏకో పార్క్ అంటూ ప్రభుత్వం కుట్రలు చేస్తోందంటూ మండిపడ్డారు. నిస్వార్థంగా చేసే ఉద్యమాలు ఎప్పుడూ విజయం సాధిస్తాయని అన్నారు. భూముల కోసం పోరాటం చేసిన విద్యార్థులు, పర్యావరణ కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు, మీడియాకు కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పర్యావరణ ప్రేమికులు, ప్రజలకు కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు.విద్యార్థుల పోరాటాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చేసి చూపాలన్న కుట్రతో అనేక అపవాదులు వేస్తోందని కేటీఆర్ అన్నారు. నిస్వార్థమైన విద్యార్థి–ప్రజా పోరాటాలు ఎప్పటికైనా

2లో

## రాష్ట్రంలో కొత్తగా 16 నేషనల్ హైవేలు.



**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. ముఖ్యంగా జాతీయ రహదారుల విస్తరణ, అభివృద్ధి వేగవంతం చేయాలని భావిస్తున్నాయి. ఇప్పటికే అనేక కొత్త రహదారుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాయి. మరికొన్ని రహదారుల విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం విషయంలో కేంద్ర మంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం కోసం భూసేకరణ వేగవంతం చేయాలని కోరారు. తెలంగాణలో రహదారులతోపాటు విమానాశ్రయాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసిన విషయాన్ని లేఖలో ప్రస్తావించారు.తెలంగాణలో 2,500 కి.మీ మేర జాతీయ రహదారులు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని కేంద్ర మంత్రి

2లో

## ఘోర ప్రమాదం..

**తెలంగాణ ముచ్చట్లు :** జనగామ: దేశవ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్న వేళ జనగామ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. పాలకుర్తి మండలం వల్మిడి సీతారాముల కల్యాణోత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. ఇవాళ (ఆదివారం) శ్రీరామ నవమి సందర్భంగా వల్మిడి గ్రామంలో సీతారాముల కల్యాణ మహోత్సవానికి పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. గ్రామస్థులంతా బంధుమిత్రులను పిలుచుకుని వేడుకకు హాజరయ్యేందుకు సిద్ధం అయ్యారు. పుణ్యస్నానాలు ఆచరించి అంతా వేదిక వద్దకు చేరుకున్నారు.అంగరంగ వైభవంగా వేడుక మ్మొదలవ్వగా.. ఒక్కసారిగా గాలి దుమారం బీభత్సం సృష్టించింది. భారీ గాలులు భక్తులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. వేగంగా వీచిన గాలులకు కల్యాణ మండపం, భక్తులు కూర్చొన్న టెంట్లు కుప్పకూలాయి. ఈ ఘటనలో పలువురు భక్తులకు తీవ్రగాయాలు అయ్యాయి. గంటలకుంట గ్రామానికి చెందిన సంధ్యరాణి, చెన్నూరుకు చెందిన మనుశ్రీ, వసూరి మారమ్మ తలలపై టెంట్లకు సంబంధించిన ఇనుప రాడ్ల పడ్డాయి. ఇనుల రాడ్లు పడడంతో బాధితుల తలలు పగిలి తీవ్ర రక్తస్రావం అయ్యింది. హుటాహుటిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. మరికొందరు భక్తులకు సైతం గాయాలు అయ్యాయి. అయితే బాధితుల్లో వసురి మారమ్మ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. పండగ వేళ ఇలాంటి ఘటన జరగడంతో వల్మిడిలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## భాషా వివాదంపై తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ప్రధాని మోదీ చురకలు..!



**తెలంగాణ ముచ్చట్లు :** మాతృ భాష తమిళం అంశంలో తమిళ రాజకీయ నేతల తీరును భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తప్పు పట్టారు. తనకు రాసిన లేఖలలో వారు మాతృ భాష తమిళంలో సంతకం చేయడం లేదన్నారు. పేద విద్యార్థుల సౌలభ్యం కోసం స్టాలిన్ ప్రభుత్వం వైద్య విద్యను తమిళంలో ప్రారంభించాలని మోదీ సూచించారు.తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం త్రిభాషా విధానాన్ని వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో రామేశ్వరం పర్యటనలో ప్రధాని మోదీ సీఎం స్టాలిన్‌కు చురకలు అంటించారు. తమిళనాడు నేతల తీరు తనను ఆశ్చర్యానికి గురిచేస్తుందని.. వారు తనకు తరచూ లేఖలు రాస్తుంటారని.. కానీ ఒక్కరు కూడా మాతృభాష తమిళంలో సంతకం చేయరని అన్నారు తమిళ భాషను గౌరవించాలని అందరూ తమిళంలో సంతకాలు చేయాలని తమిళనాడు రాజకీయ నేతలకు ప్రధాని మోదీ సూచించారు.చాలా రాష్ట్రాలు వైద్యవిద్యను మాతృభాషలో

2లో

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సోమవారం 7-04- 2024


# కంచ గచ్చిబౌలి భూములపై కేటీఆర్ సంచలన లేఖ..

విజయం సాధిస్తాయని చెప్పారు. వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు వారు చేసి పోరాటానికి దేశవ్యాప్తంగా మద్దతు లభించిందని చెప్పుకొచ్చారు. విద్యార్థులతోపాటు దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ దళారి మాదిరిగా ఆర్థిక ప్రయోజనాల కోసం ఆలోచించకుండా, భవిష్యత్ ప్రయోజనాల కోసం కంచ గచ్చిబౌలి వేలాన్ని పూర్తిగా విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

అటెన్షన్ డైవర్షన్ కోసం బెదిరింపు ధోరణిలో ఎకో పార్క్ ఏర్పాటు, ఫోర్త్ సిటీకి సెంట్రల్ యూనివర్సిటీ తరలింపు అంటూ ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మొదలుకుని ప్రతి కాంగ్రెస్ నాయకుడి వరకూ పక్కా కుట్రతో మాట్లాడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. 50 సంవత్సరాలకు పైగా సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ పరిరక్షణకు, విజ్ఞానానికి కేంద్రంగా నిలిచిందని చెప్పారు. కాంగ్రెస్ చెప్తున్న ఎకో పార్క్ కన్నా గొప్పగా పర్యావరణ సమతుల్యత కలిగిన క్యాంపస్‌గా హెచ్‌సీయూ నిలిచిందని వెల్లడించారు. విద్యార్థుల పోరాటం ఫలించి ప్రభుత్వం చేసిన పర్యావరణ హత్యను సుప్రీంకోర్టు అడ్డుకుందని, అయితే కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రల నేపథ్యంలో ఈ పోరాటం పూర్తిగా అయిపోలేదని లేఖలో పేర్కొన్నారు. 400 ఎకరాల పర్యావరణాన్ని కాపాడేందుకు పోరాటం ఇంకా మిగిలే ఉందని.. ప్రభుత్వ కుట్రలను, బెదిరింపులను, దుష్ప్రచారాన్ని దాటుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని కేటీఆర్ తెలియజేశారు. ఈ పోరాటానికి విద్యార్థులు, పర్యావరణవేత్తలు, ప్రముఖులు, తెలంగాణ ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

# భాషా వివాదంపై తమిళనాడు సీఎం స్టాలిన్‌కు ప్రధాని మోదీ చురకలు..!

అందిస్తున్నాయని దీంతో ఇంగ్లీష్ చదవలేని పేద విద్యార్థులు సైతం మాతృభాషలో ఎంబీబీఎస్ పూర్తి చేస్తున్నారని ప్రధాని తెలిపారు. వైద్య విద్యను తమిళ భాషలో అందించాలని.. తద్వారా పేదలకు ప్రయోజనం చేకూరుతుందని డీఎంకే ప్రభుత్వానికి ప్రధాని మోదీ సూచించారు. తమిళనాడుకు కేంద్రం నిధులు పెంచినప్పటికీ.. కొందరు నిరాశే వ్యక్తం చేస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. యూపీఏతో పోలిస్తే ఎన్డీఏ పాలనలో మూడింతల నిధులు తమిళనాడుకి ఇచ్చామన్నారు. రాష్ట్రానికి రైల్వే ప్రాజెక్టుల కోసం గతంలో కంటే ఏడు రెట్లు నిధులు పెంచామని 2014 వరకు రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.900 కోట్లు కేటాయిస్తే.. ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క ఏడాదిలోనే రూ.600కోట్లు కేటాయించిందన్నారు ప్రధాని మోదీ.

# అన్యోన్య జీవితానికి ఆదర్శం సీతారాములు

## పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, శారద రెడ్డి దంపతులు



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
భార్యాభర్తల అనుబంధానికి అన్నదమ్ముల అనురాగానికి, తండ్రి కొడుకుల మమకారానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచే సీతారాములు అందరికీ ఆదర్శప్రాయులని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శ్రీరామనవమి సందర్భంగా గోపాల్పేట మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయంలోని సీతారామ లక్ష్మణులకు ఆదివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, శారద రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి వారి కల్యాణంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులతో స్వామి వారికి కళ్యాణం చేయించారు.మొదటగా వారు వనపర్తి పట్టణంలోని రామాలయంలో సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.బుద్ధారం గండి ఆంజనేయ స్వామి ఆలయంలోనూ ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వనపర్తి పట్టణం మర్రికుంటలోని ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంద భార్గవి, వనపర్తి మండల మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కొంకి వెంకటేష్, శివన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు

## ప్రథమ స్థానంలో నిలిచిన సూర్యాపేట జట్టు





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా పొంగులేటి యువసేన కమిటీ ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళచెరువు వారి ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు ఏప్రిల్ 3 4 5 తేదీలలో నిర్వహిస్తున్నారు. శనివారం రోజు కబడ్డీ పోటీలు హోరాహోరీగా జరిగాయి. ఈ ముగింపు సమావేశానికి రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి హాజరై ముందుగా ఫైనల్ కు చేరిన జట్టులను టాస్ వేసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా తుంబురు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మూడు రోజులు పాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ పోటీలు జరిగాయని చెప్పారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా క్రీడా పోటీల్లో పాల్గొనడమే ముఖ్యమన్నారు. శని వారం జరిగిన ఫైనల్ కీ సూర్యా పేట వర్సెస్ స్కైప్ క్లబ్ కృష్ణ ఫైనల్లో 3 వ రోజు రసవత్తంగా సాగాయి. సాగుతున్న పోటీల్లో నువ్వా నేనా అన్నట్లుగా తలప డ్డాయి. ప్రథమ బహుమతి సూర్యాపేట జట్టు నైవసం చేసుకుంది. రెండో బహుమతిగా స్కై క్లబ్ కృష్ణ ,మూడవ బహుమతిగా విజయవాడ జట్టు, నాలుగో బహుమతిగా ఖమ్మం జట్టు ఐదవ బహుమతిగా జిల్లా చెరువు,ఆరవ బహుమతిగా రంగారెడ్డి జట్టులు గెలుపొందారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం చైర్మన్ ముద్రబోయిన నాగలక్ష్మి (భర్త) ముద్ర బోయిన సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు దంతాల శ్రీనివాసరావు, అంబాల నాగేశ్వరరావు, అయిత గాని నాగరాజు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, మద్దెల విజయలక్ష్మి, కొండ విజయ , శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి- లక్ష్మీనారాయణ, అయితే గాని నాగేశ్వరరావు, యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఐతగాని ప్రభాకర్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల లింగయ్య ఐతగాని రాంగోపాల్ మద్దెల ఉపేందర్ గోపి లక్ష్మయ్య అని రంగయ్య మొక్క రమణ, గోపి లక్ష్మయ్య అంబాల శరత్ సింహాద్రి రంగయ్య గోపే రాంబాబు కత్తి వెంకన్న కొండ వెంకన్న (టీచర్) గోపి రవి, బాలబోయిన గోపీ కాసాని వెంకన్న గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కొత్తగా 16 నేషనల్ హైవేలు.

కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం మరో 2,500 కి.మీ రహదారుల ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అలాగే రీజినల్ రింగ్ రోడ్డు (%===%) కాకుండా, రూ. 12,619.27 కోట్ల అంచనా వ్యయంతో 691.52 కిలోమీటర్ల పొడవున 16 జాతీయ రహదారులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం 1,550.529 హెక్టార్ల భూమి అవసరం కాగా, ఇప్పటి వరకు 904.097 హెక్టార్ల భూమిని మాత్రమే సేకరించారు. మిగిలిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఇదివరకే లేఖలు రాసిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. దాదాపు 66 సంవత్సరాల కాలంలో తెలంగాణ ప్రాంతం అంతటా మొత్తం 2,500 కి.మీ రహదారులు నిర్మించారని, గత 10 సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం జాతీయ రహదారులను 2,500 కి.మీ నుండి 5,000 కి.మీకి రెట్టింపు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలలో కొత్తగా ఏర్పడిన జిల్లాలతో సహా, వాటిలో 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దక్కుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఈ 11 సంవత్సరాలలో, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారులను నిర్మించింది రూ. 1,20,000 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత, ఈ 11 సంవత్సరాలలో, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రూ. 1,20,000 కోట్లకు పైగా ఖర్చుతో జాతీయ రహదారులను నిర్మించిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఇది ఆయా ప్రాంతాల సామాజిక, ఆర్థిక, పారిశ్రామిక పురోగతికి ఎంతో దోహదపడిందన్నారు. అంతేకాకుండా, అనేక ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తొలగిపోయాయి. రోడ్డు ప్రమాదాలు చాలా వరకు తగ్గాయి. కొత్తగా ఏర్పడిన జిల్లాలతో సహా రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాల్లో, వాటిలో 32 జిల్లాలను జాతీయ రహదారులతో అనుసంధానించిన ఘనత ప్రధానమంత్రి మోదీకే దక్కుతుందని కేంద్ర మంత్రి తెలిపారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రస్తుతం నిర్మిస్తున్న జాతీయ రహదారులకు అవసరమైన భూమిని సకాలంలో సేకరించి అందిస్తే, కేంద్ర ప్రభుత్వం సంబంధిత రహదారి ప్రాజెక్టులను నిర్ణీత సమయంలో పూర్తి చేయడం సాధ్యమవుతుందని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ విషయంలో వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని, సంబంధిత జాతీయ రహదారుల ప్రాజెక్టులకు అవసరమైన భూమిని సకాలంలో అందించి, నిర్ణీత సమయంలో ప్రాజెక్టులను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభ్యర్థించారు.

# సీపీఎం యర్రా శ్రీకాంత్ మృతి కి సంతాపం తెలిపిన సిఐటియు మండల కమిటీ!



**సత్తుపల్లి,ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు యర్రా శ్రీకాంత్ ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. మధురై సిపియం పార్టీ జాతీయ మహాసభలకు హాజరై సభ చివర రోజున అగస్మాత్తుగా గుండె పోటు రావటం తో మధురై అపోలో హాస్పిటల్ లో చికిత్స జరుగుతుండగా మరణించడం అందరిని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.
సీపీఎం వేంసూరు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు, సిఐటియు కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ మాట్లాడుతూ, యర్రా శ్రీకాంత్ మృతి చాలా బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఖమ్మం జిల్లాలో అనేక కార్మిక ఉద్యమాలలో చురుగ్గా పాల్గొని సమస్యలకు పరిష్కారం కొరకు నిరంతరం పోరాడుతూ ఈరోజు దేశంలో పేదరికం, నిరుద్యోగం తో పాటు కులమతోన్మాదం తో దూకుడుగా ముందుకు వస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి విధానాలను ఐక్యంగా తీవ్రంగా ప్రతికటించాల్సిన ఈ సమయంలో శ్రీకాంత్ మరణం ప్రజాకార్మిక ఉద్యమాలకు, సామాజిక ఉద్యమాలకు,తీవ్ర నష్టకరమైనదని అన్నివర్గాల పక్షాన ఉద్యమించాడని తను నమ్ముకున్న రాజకీయ విశ్వాసాల కోసం చివర వరకు కొనసాగారని అన్నారు. మధురైలో మరణించడం పట్ల విచారం వ్యక్తం చేస్తూ జోహార్లు తెలుపుతూ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# యర్రా శ్రీకాంత్ మృతి పట్ల మాజీ ఎంపి నామ విచారం




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**ఖమ్మం జిల్లా సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు యర్రా శ్రీకాంత్ ఆకస్మిక మరణం పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. యర్రా శ్రీకాంత్ మరణ వార్త తెలసిన నామ ఆదివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. తన రాజకీయ జీవితంలో క్రమశిక్షణ, నిబద్ధతతో ముందుకెళ్లిన నాయకుడు శ్రీకాంత్ అని నామ పేర్కొన్నారు. సీపీఎం సిద్ధాంతాలకు అంకితభావంగా పని చేస్తూ ఖమ్మం త్రీ టౌన్ ప్రజల సమస్యలపై పోరాడుతూ, వాటి పరిష్కారానికి ఎప్పుడు ముందు వుండేవారు అని తెలిపారు. శ్రీకాంత్ మరణం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ వంగపహాడ్ గ్రామం లోని శ్రీ సాకేత రామాలయం నందు అంగరంగ వైభోగంగా నిర్వహిస్తున్న సీతారాములు కళ్యాణ మహోత్సవం లో ముఖ్య అతిథిగావర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే నాగరాజును గ్రామస్తులు శాలువాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ
కష్టసుఖాలను సమదృష్టితో చూడగలిగే స్థిత ప్రజ్ఞత, కర్తవ్య పాలన, ధర్మనిరతి మూర్తీభవించిన శ్రీరాముని చల్లని దీవెనలు రాష్ట్రం, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల మీద ఉండాలని కోరుకుంటూ అందరికీ శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.


ఈ కార్యక్రమంలో టీపీసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, సీనియర్ నాయకులు కమ్మగొని ప్రభాకర్ గౌడ్, పోలపల్లి బుచ్చిరెడ్డి, ఆలయ చైర్మన్ పొలం అనిల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన - సింగిలాల్, డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, పిఎసిఎస్ చైర్మన్ మెరుగు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బలగం సినిమా తరహాలో అంతక్రియలు



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి పట్టణానికి చెందిన శ్రీరామ ఎలక్ట్రానిక్స్ చంద్రయ్య తండ్రి ముద్దంగుల భీమన్న (90) వయోభారంతో శనివారం మృతి చెందడం జరిగింది. ఆదివారం ఆయన అంతక్రియలుహొ రాజనగరం (వడ్డేవాడ,) శివారులో నిర్వహించారు. ఆయన కుటుంబ సభ్యులు కళాకారులను పిలిచి డప్పులతో బలగం సినిమా తరహాలో తెలంగాణ సంస్కృతిని చాటే విధంగా అంతక్రియలు నిర్వహించారు. అక్కడికి వచ్చినవారు,స్థానికులుహొ బలగం సినిమాహొతరహాలో అంత్యక్రియలుహొ నిర్వహించారని పలువురు అభిప్రాయపడ్డారు.

# నూతన షేట్కార్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన జహీరాబాద్ ఎంపీ



**జహీరాబాద్ ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు.**
జహీరాబాద్ మున్సిపల్‌కు చెందిన రాజు షేట్కార్ యొక్క తెలంగాణ-కర్ణాటక సరిహద్దు మాద్గి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన షేట్కార్ ఫిల్లింగ్ స్టేషన్ ను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షేట్కార్, బాల్కి బసవలింగ పట్టేదేవురా పాల్గొన్నారు. వారితో పాటు అశోక్, ఇతర ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ వారిని అభినందనలు తెలుపుతూ ప్రాంతాభివృద్ధికి ఈ స్థాయి సేవలు ఎంతో ఉపయోగపడతాయి అని పేర్కొన్నారు. ఆ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎలా ఉన్నారు? బాగా చదువుకుంటున్నారా?

- పెద్దయ్యాక ఏం అవుదాం అను కుంటున్నారు?
- మీ భోజనం బాగుంటుందా? భోజనం చేద్దామా?
- మెనూ ఫ్లెక్సీ ఎక్కడ పెట్టారు?
- వైరా గర్ల్స్ రెసిడెన్షియల్ విద్యార్థినీలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముచ్చట్లు
- వైరా గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఆకస్మికంగా పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఆదివారం భద్రాచల శ్రీ సీతారామస్వామి కళ్యాణానికి హాజరై తిరుగు ప్రయాణంలో సాయంత్రం 6 గంటల సమయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆకస్మికంగా వైరా మండల కేంద్రంలోని మహిళా రెసిడెన్షియల్ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించారు. మొదట విద్యార్థినిల అందరితో స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. సుమారు 500 మంది విద్యార్థినీలతో వారు సమావేశం అయ్యారు. రాత్రివేళ హాస్టల్లో డ్యూటీలో ఎవరు ఉంటారు? వారు ఎక్కడ పడుకుంటారు? డిన్నర్ టైమింగ్స్ ఏంటి? ఇప్పుడు భోజనం చేద్దామా? హాస్టల్లో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా? అంటూ విద్యార్థినీల నుంచి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ రెసిడెన్షియల్ పాఠశాలలో ఇంటర్ వరకు ఉంది కదా? రిజల్ట్స్ ఎలా వస్తున్నాయి? ఇంటర్ పూర్తి చేసిన వారు ఎటువైపు వెళుతున్నారు? మెడిసిన్ వైపు ఎంతమంది వెళ్లారు? ఇంజనీరింగ్ సైడ్ ఎంత మంది వెళ్లారు అని సిబ్బందిని ప్రశ్నించారు.

ఈ సంవత్సరం నలుగురు మెడిసిన్ కు ఎంపికైనట్టు సిబ్బంది వివరించారు. మిగిలినవారు ఇంజనీరింగ్ వైపు వెళ్లినట్టు తెలిపారు. మీ కళాశాల నుంచి బయటికి వెళ్లిన విద్యార్థుల వివరాలు నమోదు చేస్తున్నారా? విద్యార్థినిల సంఖ్యకు అనుగుణంగా క్లాస్ రూమ్స్ ఉన్నాయా? ప్రతి క్లాస్కు ఎన్ని సెక్షన్లు ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు.

ఆ తర్వాత ఎవరైనా మాట్లాడుతారా అంటూ, విద్యార్థినిలను ఒక్కొక్కరుగా పిలిచి వారు భవిష్యత్తులో ఏ వృత్తిలో స్థిరపడాలనుకుంటున్నారు. వారి తరగతి. తల్లిదండ్రుల వివరాలను, వారి ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

నా పేరు ప్రణవి, నేను ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నాను. మా స్కూల్లో సౌకర్యాలు అన్ని బాగున్నాయి, భోజనం బాగుంది. ఇటీవల ఏకతా భారత్, శ్రేష్టభారత్ కార్యక్రమం నిర్వహించాము.
డిప్యూటీ సీఎం: ఏం అవుదాం అనుకుంటున్నావ్?
ప్రణవి:కలెక్టర్
డిప్యూటీ సీఎం: ఎందుకు
అందరికీ సహాయం చేసే అవకాశం ఉంటుందని
ఇక్కడ టీచింగ్, ఫుడ్ బాగుంది, సంతోషంగా ఉంది అని ఎనిమిదో తరగతికి చెందిన దివ్య వివరించారు.





డిప్యూటీ సీఎం: పెద్దయ్యాక ఏమవుదాం అనుకుంటున్నావ్
దివ్య: డాక్టర్
డిప్యూటీ సీఎం: ఎందుకు
దివ్య: పేదలందరికీ ఉచితంగా వైద్య సహాయం చేయాలని
ఇక్కడ వాటర్ , ఫుడ్డు, టీచింగ్ అన్ని బాగుంటాయి. హౌస్ టీచర్ విజిత బాగా చూసుకుంటున్నారు అని 8వ తరగతి చెందిన ప్రవళిక వివరించారు.
డిప్యూటీ సీఎం: పెద్దయ్యాక ఏం కావాలనుకుంటున్నావ్
డాక్టర్
డిప్యూటీ సీఎం: ఎందుకు
పేదవారికి సాయం చేసే అవకాశం ఉంటుందని
నా పేరు జోష్ణ , ఏడవ తరగతి చదువుతున్నాను
మా స్కూల్లో కల్చరల్ ప్రోగ్రామ్స్, స్పోర్ట్స్ బాగున్నాయి. ఎస్సే రైటింగ్ లో పాల్గొన్నాను.
మా స్కూల్లో స్పోకెన్ ఇంగ్లీష్ స్పెషల్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు.
డిప్యూటీ సీఎం: పెద్దయ్యాక ఏం కావాలనుకుంటున్నావ్
జోష్ణ: పోలీస్ ఎస్ఐ
డిప్యూటీ సీఎం: ఎందుకు
జోష్ణ: సమాజానికి సేవ చేయాలనుకుంటున్నాను.
విద్యార్థినీలతో భోజనం చేసిన డిప్యూటీ సీఎం
విద్యార్థినీలతో పాఠశాల ఆవరణలో ప్రత్యేకంగా సమావేశం అయిన తర్వాత. డిన్నర్ రెడీగా ఉందా? అంతా కలిసి భోజనం చేద్దాం, పదండి అంటూ పిల్లలను వెంటపెట్టుకొని డిప్యూటీ సీఎం భోజనం చేశారు.
మెనూ పాటిస్తున్నారా? భోజనాల్లో నాణ్యత ఎలా ఉంటుంది. ఈరోజు మెనూ ఏమిటి? మీకు తెలుసా? మెనూ పాటిస్తున్నారా అంటూ విద్యార్థినీలను ప్రశ్నించారు. భోజనం నాణ్యత బాగుంటుంది, మెనూ పాటిస్తున్నారంటూ విద్యార్థిని సమాధానం ఇచ్చారు.
మెనూ ఫ్లెక్సీ ఎక్కడ పెట్టారు అంటూ ఆరా తీసి, ఫ్లెక్సీ దగ్గరకు వెళ్లి మెనూ చార్ట్ ను పరిశీలించారు. వసతులు, ఇబ్బందుల గురించి టీచింగ్ స్టాఫ్ ను అడిగి తెలుసుకున్నారు. ఎంత మంది స్టాఫ్ ఉండాలి? ప్రస్తుతం ఎంతమంది ఉన్నారు ఆకులను అడిగి తెలుసుకున్నారు.

# చింతకానిలో ఘనంగా శ్రీ రామ నవమి వేడుకలు

**ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు:**
శ్రీ రామనవమి సందర్భంగా ఖమ్మం జిల్లా చింతకాని గ్రామంలోని రామాలయంలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమిడిశెట్టి



సంతోష్, అనీల దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది, ఇందులో సంతోష్, అనీల దంపతులు రూ. 1,50,000 ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థాన చైర్మన్ కిలారు జగన్ మోహన్ రావు, మాజీ సర్పంచ్ కిలారు సరోజిని, మాజీ దేవస్థాన చైర్మన్ మల్లెల సత్యనారాయణ, బండి సైదేశ్వరరావు, పోట్ల బాబురావు, మాజీ ఎంపీపీ మేకనబోయిన రాంబాబు, మాజీ వార్డు మెంబర్ కిలారు బాబూరావు, షేక్ రహీంతుల్లా, బండి మంగమ్మ, పెద్దిపాక నిర్మల, చింతల సైదులు, కోల నాగేశ్వరరావు, చింతకాని సహకార సంఘం డైరెక్టర్ కిలారు మనోహర్ బాబు, బండి పూర్ణచంద్రరావు తదితరులు



పాల్గొన్నారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, అన్నప్రసాదం చేసిన సంతోష్, అనీల దంపతులను ఆశీర్వదించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సోమవారం 7-04- 2024



# కళ్యాణ రాముడు ...!

- రమణీయం రాములోరి కళ్యాణం
- భద్రాద్రి కి పోటెత్తిన భక్తజనం
- మురిసి మెరిసిన మిధిలా ప్రాంగణం
- వేడుకకు సతీ సమేతంగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- డిప్యూటీ సీఎం, పలువురు మంత్రులు కూడా
- రేపు శ్రీరామ పట్టాభిషేకం







**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఆకాశమంత పందిరి...! భూదేవంత మండపం...!
సిరి కళ్యాణపు బొట్టును పెట్టి...!మణి బాసికమును నుదుటున కట్టిన పెళ్లికూతురు సీతమ్మవారు...!
సంపంగి నూనెను కురులను దువ్వి...!
సొంపుగా కస్తూరి నామము తీర్చిన ...! పెళ్ళికొడుకు రాములోరు...! ఎదురెదురు కూర్చుండగా ...!అర్చక స్వాముల వేద పరిమళాలతో సాగిన శ్రీ సీతారాముల కళ్యాణం జగత్ కళ్యాణం...!
కళ్యాణ క్రతువు నయనానందకరం...!
ఆధ్యాంతం ముగ్ధ మనోహరం...!
భక్తుల శ్రీరామ నామస్మరణలతో మిధిలా ప్రాంగణం మురిసి మెరిసింది...!
వేద భూమి భద్రగిరి పరవశించింది...!
అశేష భక్తజనంతో పుణ్య నేల పులకరించింది...!

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. దేశ నలుమూలల నుంచి వచ్చిన అశేష భక్తజనంతో భద్రాచలం పోటెత్తింది. రమణీయం రాములోరి కళ్యాణం.. వేద భూమి భద్రాచలం పుణ్యక్షేత్రంలో మిధుల ప్రాంగణంలో ఆదివారం జరిగిన శ్రీ సీతారాముల వారి తిరు కళ్యాణ మహోత్సవ వేడుక ఆధ్యాంతం భక్తులను కనువిందు చేసింది. తరతరాలుగా ప్రతి ఏటా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలను సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్న విషయం విధితమే. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవంలో భాగంగా తొలుత ఉదయం రామాలయంలోని గర్భగుడిలో ధ్రువమూర్తులకు అర్చక స్వాములు కళ్యాణం జరిపారు. తదుపరి భాజా భజంత్రీల సవ్వడి, సన్నాయి మేళాల సందడి, భక్తుల జయ జయ ద్వానాల నడుమ శ్రీ సీతారామచంద్రస్వామి వారిని పల్లకిపై ఊరేగింపుగా మిధుల మండపం వద్దకు తీసుకువచ్చారు. సీతమ్మవారిని, రాములవారిని ఎదురెదురుగా కూర్చోబెట్టి అర్చక స్వాములు కళ్యాణ తంతును ప్రారంభించారు. తిరు కళ్యాణము కు సంకల్పం చేసి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం గావించారు. దర్భ తాడును సీతమ్మ వారి నడుముకు బిగించారు. రాములోరి కుడి చేతికి, సీతమ్మ వారి ఎడమ చేతికి రక్ష సూత్రాలు తొడిగారు. సువర్ణ యజ్ఞోపవీతాన్ని ధరింప చేశారు.ప్రవరణ, మోక్ష బంధన, యజ్ఞోపవేతం, వరపూజ, మధుపర్కం సూత్రం తదితర కార్యక్రమాలను అర్చక స్వాములు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ భక్త రామదాసు వారు చేపించిన పచ్చల పతకం రాములోరికి, చింతాకు పతకం సీతమ్మవారికి, శ్రీరామ మాడ లక్ష్మణ స్వామి వారికి అలంకరింప చేశారు. కచ్చితంగా 12 గంటలకు పుణ్య ముహూర్తం అభిజిత్ లగ్నం సమీపించగానే వధూవరుల శిరస్సుపై జీలకర్ర బెల్లం ఉంచారు. జనక మహారాజు, దశరథ మహారాజు తరపున చేయించిన రెండు మంగళసూత్రాలతో పాటు, శ్రీ భక్త రామదాసు వారు సీతమ్మవారికి చేయించిన మరొక సూత్రం కలిపి మూడు సూత్రాలతో మాంగల్య ధారణ కార్యక్రమాన్ని అర్చక స్వాములు సాంప్రదాయ బద్ధంగా జరిపారు. తదుపరి వైష్ణవ సాంప్రదాయం ప్రకారం బంతులాట, తలంబ్రాలు తదితర కార్యక్రమాలు జరిపారు. అష్టోత్తర హారతితో కళ్యాణ తంతును అర్చక స్వాములు ముగించారు. కళ్యాణం ఆధ్యాంతం అర్చక స్వాములు వేదమంత్రాలు గావించారు. కళ్యాణ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. భక్తులు కళ్యాణాన్ని తిలకిస్తూ తన్మయానికి లోనయ్యారు. శ్రీరామ జయరామ అంటూ జయ జయ ధ్వనాలు చేశారు.

ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేసిన తెలంగాణ ముఖ్యమంత్రి 'రేవంత్ రెడ్డి' దంపతులు

భద్రాచలంలో సాంప్రదాయబద్ధంగా ప్రతి ఏటా జరిగే శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు అందించడం తరతరాలుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దంపతులు శ్రీ సీతారాముల వారి తిరు కళ్యాణ మహోత్సవ వేడుకకు హాజరయ్యారు. తొలుత రామాలయం సందర్శించి అక్కడ ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం మిదులా ప్రాంగణంలో నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి సమర్పించారు.శ్రీ స్వామివారి కల్యాణంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ పౌర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, కూనమనేని సాంబశివరావు, కోరం కనకయ్య,రాందాస్ నాయక్, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య తదితరులు పాల్గొన్నారు

భద్రాద్రికి పోటెత్తిన భక్తులు :

భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకకు దేశ నలుమూల నుంచి లక్షలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా సమీప ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున భద్రాచలం తరలివచ్చారు. భక్తుల రాక కనుగుణంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. జిల్లా కలెక్టర్ జీతీష్ వి.పాటిల్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు భక్తులకు వివిధ సౌకర్యాలు కల్పించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి రమాదేవి ఆధ్వర్యంలో ఉద్యోగులు, అర్చక స్వాములు వేద పండితుల సహకారంతో వైదిక క్రతువును విజయవంతంగా జరిపారు. మిధులా ప్రాంగణంలో జరిగిన కళ్యాణ వేడుకకు భక్తులు భారీగా హాజరయ్యారు. భద్రాద్రి రామున్ని బారులు తీరి మరి భక్తులు దర్శించుకున్నారు. స్థానికులు భక్తులకు అన్నదానం, పానకం, ఇతర ఆహార పదార్థాలు అందజేస్తూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు

శ్రీరామ పట్టాభిషేకంకు ఏర్పాట్లు :


శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం మిధిలా ప్రాంగణంలో శ్రీరామ పట్టాభిషేకం వేడుక జరగనుంది. ఈ వేడుకకు రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఈ క్రమంలో అధికారులు హై అలర్ట్ అయ్యారు. శ్రీరామ పట్టాభిషేకం వేడుకకు కూడా భక్తులు వేలాది సంఖ్యలో హాజరుకానున్నారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఈ వేడుకకు సంబంధించి వైదిక పరమైన ఏర్పాట్లను చేసింది.

# ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

- ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ ఉత్తమ విద్యాబోధన
- 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- టేక్మాల్ మండల కేంద్రంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్
- ఆసుపత్రి, కేజీబీవీ, సబ్ స్టేషన్ పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జిల్లా బ్యూరో (టేక్మాల్), ఏప్రిల్ 06, తెలంగాణ ముచ్చట్లు :** ప్రజారోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటూ సంక్షేమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. జిల్లాలో నిరంతర విద్యుత్ అందించడం లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గురించి వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. వైద్య
సిబ్బంది హాజరు పట్టిక, ఓపి రిజిస్టర్ ను పరిశీలించి
మందులు నిల్వ చేయి స్టోర్ రూమ్ సంబంధిత వాటిని పరిశీలించి ఆస్పత్రి ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి నీటి సౌకర్యం కల్పించాలని వైద్య సిబ్బంది సమయపాలనతో విధులు సక్రమంగా నిర్వహించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. వైద్య సిబ్బంది తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అన్నారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ పరిశీలిస్తూ విద్యార్థులను ప్రశ్నలతో జవాబులతో సామర్థ్యాలను పరీక్షించారు. సానుకూల సమాధానం విద్యార్థుల నుండి రాబట్టి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. విద్యార్థులకు
క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అందించాలని చెప్పారు. కస్తూర్బా గాంధీ హాస్టల్లో స్టోర్ రూమ్ ను పరిశీలిస్తూ అక్కడ ఉన్న బియ్యాన్ని కూరగాయలు పప్పు దినుసులను పరిశీలించి విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం తయారు చేసిన వెంటనే రుచి సూచి ప్రాధాన్యతనిస్తూ తయారు చేసిన మెనూ తప్పనిసరిగా టేస్ట్ చూడాలని తదుపరి విద్యార్థులకు భోజనాన్ని వడ్డించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న అన్ని సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉంటున్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివరించారు.

తదుపరి మండల కేంద్రంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను పరిశీలించి సబ్ స్టేషన్ ద్వారా మండల కేంద్రంలో ఎన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా అవుతుంది 24 గంటలు విద్యుత్ అందించడానికి మీ శాఖ ద్వారా తీసుకున్న చర్యలు, ఓవర్ లోడింగ్
సంబంధించిన విషయాలను విద్యుత్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కోతలు లేని విద్యుత్ అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ అధికారులను సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ అధికారులు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి.

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు.**వరంగల్ కమిషనరేట్ హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నల్లగట్టుగుట్ట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అనంతసాగర్ లోని ఎస్సార్ యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్న రామటెంకి ఉదయ్(18) మృతి చెందినట్లు డీఎస్సీ అగ్రికల్చర్ చదువుతున్న రామ్ శెట్టి రజిత(19)కు గాయాలైనట్లు హసన్ పర్తి ఎస్సై దేవేంధర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామటెంకి శ్రావణ్ తండ్రి రాజయ్య శ్రీరాంపూర్ ఆర్.కె 6 కాలనీ నస్పూర్ మండలం మంచిర్యాల జిల్లాకు చెందిన పెద్ద కుమారుడు రామటెంకి ఉదయ్ ఎస్సార్ యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్నాడు. ఆదివారం ఉదయం 10:20 నిమిషాలకు భద్రకాళి గుడికి దర్శనం నిమిత్తము తన స్నేహితురాలైన రజితతో కలిసి టీజీ 24 5371 నంబర్ గల ఆర్ 15 బండి పై ఎస్సార్ యూనివర్సిటీ నుండి బయలుదేరగా హసన్ పర్తి నల్లగొట్టగుట్ట సమీపంలో చేరుకోగా సుమారు ఉదయం 10:40 నిమిషాల ప్రాంతంలో హనుమకొండ నుండి ఎల్కతుర్తి వైపుకు వెలుతున్న టీఎస్ 03 యుసి 6823 నంబరు గల అశోక్ లేలాండ్ గూడ్స్ వెహికల్ నడుపుతున్న నునావత్ పవన్ అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి ఉదయ్ నడుపుతున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఇరువురికి బలమైన గాయాలు కాగా 108 వాహనంపై చికిత్స నిమిత్తము ఎంజీఎం దావాఖానకు తరలించగా ఉదయం 11: 28 నిమిషాలకు ఉదయ్ తలకు బలమైన గాయం కావడంతో మరణించినట్లు అక్కడి డ్యూటీ డాక్టర్లు ధ్రువీకరించినట్లు తెలిపారు.రజితకు బలమైన గాయాలు కావడంతో చికిత్స చేస్తున్నట్లు మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హసన్ పర్తి పోలీసులు పేర్కొన్నారు.

# ఆంధ్ర సరిహద్దులో భారీ దోపిడీ

- ఆంధ్ర-తమిళనాడు సరిహద్దులో కారును అడ్డగించి 3.75 కిలోల బంగారం దోపిడీ
- వేలూరు నుండి కెజిఫ్ కారులో తరలిస్తుండగా ఘటన
- వికోట అర్బన్ సీఐ సోముశేఖర్ రెడ్డిని అభినందించిన ఎస్పీ మణికంఠ చందోలా




**తెలంగాణ ముచ్చట్లు :** :చిత్తూరు జిల్లా వికోట మండలంలోని నాయకనేరి అటవీ ప్రాంతంలో దారికాచి కారులో ప్రయాణిస్తున్న వ్యాపారిని ఐదుగురు దుండగులు కత్తులతో బెదిరించి లాక్కెళ్లారు.భాధితుల పిర్యాదుతో స్పందించిన ఎస్పీ మణికంఠ చందోలా కేసు నమోదు చేసి ముమ్మర దర్యాప్తుకు ఆదేశించారు.ప్రధాన నిందితుడు కెజిఫ్ కు సంబంధించిన కౌన్సిలర్ జైపాల్ పోలీసుల అదుపులో ఉండగా అతని నుండి భారీగా రికవరీ చేసారు.జైపాల్ గతంలో కెజిఫ్ లో కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యేగా పోటీచేసిన ఓడిపోయాడు.తరువాత కాంగ్రెస్ పార్టీలో కొన్ని పదవులు పొందాడు.ప్రస్తుతం కెజిఫ్ లో 8వ వార్డుకి కౌన్సిలర్ గా ఎన్నికయ్యాడు. అతని నుంచి రూ. 3కోట్ల విలువైనా బంగారం బిస్కెట్ లను వికోట సీఐ సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో రికవరీ చేశారు. కేసును చేదించిన వికోట సీఐ సోమశేఖర్ రెడ్డిని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలా అభినందించారు


# నేడు,రేపు ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు

**తెలంగాణ ముచ్చట్లు ::**ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు తెలంగాణలో సోమవారం, మంగళవారం వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని 10 జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడనున్నట్లు తెలిపింది.సోమవారం ఖమ్మం, భద్రాద్రి,నల్గొండ,సూర్యాపేట,భూపాలపల్లి, ములుగు,ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వానలు పడే ఛాన్స్ ఉందని పేర్కొంది.మంగళవారం సిద్దిపేట,వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయంది.

## తాటికాయలలో ఘనంగా

# శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

- పెద్ద ఎత్తున హాజరైన భక్తులు,గ్రామ ప్రజలు
- అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించిన హనుమాన్ టెంపుల్ కమిటీ



**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:** ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం పుష్పాలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించబడింది. వేద మంత్రాల గానంతో పూజారులు సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

ఈ సందర్భంగా హనుమాన్ టెంపుల్ కమిటీ చైర్మన్ వల్లాల అనిల్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం గ్రామంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, భక్తుల సహకారంతో ఈ ఉత్సవం విజయవంతంగా జరిగిందని తెలిపారు. గ్రామంలోని భక్తుల సమిష్టి కృషితో ఈ కార్యక్రమం సజావుగా సాగిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో హనుమాన్ టెంపుల్ కమిటీ చైర్మన్ వల్లాల అనిల్, మాజీ సర్పంచ్ పెసరు రమేష్, మాజీ ఎంపిటిసి సభ్యులు పెసరు కోమల కుమారస్వామి, ననుబాల సోమక్క చంద్రమౌళి, కనుకటి యాదగిరి, చల్ల శివ, నీల రమేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, ఈ దివ్యోత్సవాన్ని సఫలీకృతం చేశారు

# టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుతో మువ్వా భేటీ

**భద్రాచలం,తెలంగాణ ముచ్చట్లు:** శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించేందుకు భద్రాచలానికి వచ్చిన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బి.ఆర్. నాయుడును తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయబాబు మరియు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల పెంపు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలు వంటి అంశాలపై చర్చించారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ భద్రాచలం ఆలయ ప్రాముఖ్యతను గుర్తించి, అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి ఈ సమావేశం సానుకూల ఫలితాలను అందిస్తుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.



# భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

## వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ జిల్లా కార్యాలయంలో ఘనంగా వేడుకలు





**తెలంగాణ ముచ్చట్లు :** :భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయంలో 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి-సర్వవ్యాపిగా దేశ వ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా,దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతియొక్క కార్యకర్తకి,నాయకులకు,మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,వన్నాల వెంకటరమణ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టిగొప్పుల రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్,మల్లాడి తిరుపతిరెడ్డి,డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి,ఆవిర్భావ దినోత్సవ జిల్లా కో-కన్వీనర్ మిట్టపల్లి కపిల్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట రంజిత్ కుమార్,ఎరుకుల రఘునారెడ్డి,మాచర్ల దీన్ దయాల్,పట్టాపురం ఏకాంతం గౌడ్,ప్రచార కార్యదర్శి చంద్రమోహన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగోళ్ల భరత్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నోముల రతన్, 16వ డివిజన్ అధ్యక్షురాలు జలిగేపు ప్రసన్న రాంప్రసాద్,శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ,బిజెపి నాయకులు అల్లి అజయ్, ముంద్రాతి వెంకటేశ్వర్లు,కందుకూరి శ్రీనివాస్, బోడకుంట్ల శివశంకర్,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం యాదవ్ కుటుంబ సభ్యులు



**తెలంగాణ ముచ్చట్లు :** శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా జరిపించారు. ఈ కల్యాణ మహోత్సవానికి శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. డివిజన్ పరిధిలోని హుడాట్రేడ్ సెంటర్ లోని రామాలయం,ఎంఐజి,పాపిరెడ్డి కాలనీ, ఆదర్శ్ నగర్, బాపునగర్, నల్లగండ్ల హుడా కాలనీలలో నిర్వహించిన కల్యాణోత్సవంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ కుటుంబ సభ్యులు అనిరుద్ యాదవ్,జాగృతి సీతరాములకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రాగం కుటుంబ సభ్యులు ప్రజలందరికి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ఆ సీతారాముల ఆశీస్సులు ప్రజలందరిపై ఉ ండాలని ఆకాంక్షించారు. ఈ కల్యాణమహోత్సవంలో సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ సోమదాస్, రవీందర్ రావు, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పవన్, మహేష్, పురం విష్ణు వర్ధన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, కే రాంచందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వార్డ్ మెంబర్ రాంబాబు, రాజ్ కుమార్, విజయ్, మహేందర్ సింగ్, హుడా ట్రేడ్ సెంటర్ రామాలయ కమిటీ మెంబర్స్, తదితర ఆలయ కమిటీ మెంబర్స్, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్ కూడా లో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోచారం మున్సిపల్ అధ్యక్షుడు నానావత్ సురేష్ నాయక్, జాతీయ గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు నానావత్ బిక్కు నాయక్ పాల్గొని బిజెపి జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అచ్చిని నరసింహ గొంగళ్ల బాలేష్ రాజ రమేష్ తరుణ్ నాయక్ రేతి వెంకటేష్ కడారి నరసింహ జగదీష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## కూర్నాల రవి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**తెలంగాణ ముచ్చట్లు :** దేవరుప్పుల మండలం కోలుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కూర్నాల రవి అరుణ దంపతుల పెళ్లిరోజు ఈ సందర్భంగా ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి దంపతులకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



## శేరిలింగంపల్లిలో కన్నుల పండువలా సీతారాముల కళ్యాణం

**తెలంగాణ ముచ్చట్లు :** శ్రీరామ నవమి పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ లలోని ప్రాంతాలలో వైభవోపేతంగా నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవాల్లో ఆయా డివిజన్ ల కార్పొరేటర్లలు ,బిఆర్ఎస్ కార్యకర్తలు,నాయకులతో కలిసి స్థానిక శాసన సభ్యులు ఆరెకపూడి హాజరయ్యారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని హుడా ట్రేడ్ సెంటర్ , పాపిరెడ్డి కాలనీ ,సురభి కాలనీ ,దూబే కాలనీ,మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీల, ఆర్ డి బి కోకనట్ అపార్ట్మెంట్స్,చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ లో గల శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానంలో, ఫ్రెండ్స్ కాలనీ లో గల సాయి కీర్తి ఎస్టేట్స్ అపార్ట్మెంట్స్ కొండాపూర్ డివిజన్ పరిధిలోని కొత్తగూడ ,హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హఫీజ్పేట్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో ,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల, నవోదయ కాలనీ, సాయి వైభవ్ కాలనీ కల్యాణోత్సవంలో హాజరయ్యారు. ముందుగా శాసన సభ్యులు గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినం న ప్రజలు అందరూ సుఖ శాంతులతో గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా. శ్రీరామ నవమి, సీతా రామ కళ్యాణం. వివాహము ఎలా జరగాలో నేర్పి చూపించిన అవతారము శ్రీ రామ అవతారము. రామచంద్రమూర్తి అవతార పరిసమాప్తి జరిగి ఉండవచ్చు. రామనామ వైభవము మాత్రము అలా ఉ ండిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి, చంద్రశేఖర్, శర్మ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎల్లం నాయుడు, హర్ష, ప్రదీప్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీసీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న వి.జగదీశ్వర్ గౌడ్



**తెలంగాణ ముచ్చట్లు :** శ్రీరామ నవమిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్ లలోని కాలనీ లలో సీతారాముల కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వి.జగదీశ్వర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల,మియపూర్ డివిజన్ సాయి బాబా ఆలయం,మియపూర్ ,చందానగర్ డివిజన్ దీప్తిశ్రీ నగర్,మియపూర్ డివిజన్,మాదాపూర్ డివిజన్ సుభాష్ చంద్ర బోస్ నగర్ లలో నిర్వహించిన కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు పాటించిన ధర్మం,అందించిన సుపరిపాలన మనకు ఆదర్శం,లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరం అని,ప్రజల మాటకు విలువనిచ్చిన పాలనతో ఆనాడే ప్రజాస్వామ్య ప్రాధాన్యతను తెలియజేసాడు శ్రీ రామచంద్రుడు అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,వీరేందర్ గౌడ్,సునీత ప్రభాకర్ రెడ్డి, ఉరిటీ వెంకట్ రావు,కట్ల శేఖర్ రెడ్డి,కృష్ణ గౌడ్,డాక్టర్.దశరథ్,మన్నెపల్లి సాంబశివరావు,మోహన్ ముదిరాజ్,యలమంచి ఉదయ్ కిరణ్,భరత్,కార్తిక్ గౌడ్,సురేందర్,విజేందర్ రెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## గచ్చిబౌలి డివిజన్ లో వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం....

**తెలంగాణ ముచ్చట్లు :** శ్రీరామనవమి పురస్కరించుకొని గచ్చిబౌలి పరిధిలోని నల్లగండ్ల లో గల అపర్ణ సైబర్ జోన్,అపర్ణ సరోవర్ జెనిత్,నవోదయ కాలని,మంజీర డైమండ్ హిట్స్, గోపనపల్లి తండా, గోపనపల్లిలో నిర్వహించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాల్లో ఆదివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తదితర ఆలయ కమిటీ సభ్యులు, తదితర కాలనీ అసోసియేషన్ సభ్యులు వారిని శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడి జీవితం ఆచరణీయమని దుష్ట శిక్షణ శిష్ట రక్షణ కోసం ఆవిర్భవించిన అవతారమే శ్రీరామ అవతారం అని అన్నారు. శ్రీరాముడి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. శ్రీరామనవమి ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖశాంతులు నింపాలని ఆకాంక్షించారు. రాముడు చూపించిన ధర్మమార్గం వైపు మనల్ని నడిపిస్తూ కుటుంబం, సమాజం, దేశం పట్ల మన కర్తవ్యాలను,బాధ్యతలను గుర్తు చేసే ఉత్సవమని పేర్కొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో అపర్ణ సైబర్ జోన్,అపర్ణ సరోవర్ జెనిత్,నవోదయ కాలని,మంజీర డైమండ్ హిట్స్, గోపనపల్లి తండా, గోపనపల్లి గ్రామం వాసులు, భక్తులు, పిల్లలు, సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,స్థానిక నేతలు, కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## కామరెడ్డి గూడెం గ్రామంలో ఘనంగా సీతారాముల కల్యాణ వేడుకలు

### అన్నదాన కార్యక్రమం నిర్వహించిన పాండు కృష్ణ యాదవ్



**తెలంగాణ ముచ్చట్లు :** దేవరుప్పుల మండలం కామారెడ్డి గూడెం గ్రామంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాల కరెస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ నుండి ప్రతి సంవత్సరం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించి భక్తులకు అన్నదానం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయుల ఉపాధ్యాయ బృందం తదితరులు ,కార్యక్రమంలో, పాల్గొన్నారు.



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

## 208వ వారం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసిన మామిడ్ల చిత్తారి యాదవ్



**తెలంగాణ ముచ్చట్లు :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కూడలి వద్ద 208 అంబేద్కర్ నిత్య పూలమాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మామిడ్ల చిత్తారి యాదవ్. చిత్తరి యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ కు పూలమాల వేయడం చాలా సంతోషంగా ఉందని, శ్రీరామనవమి రోజున నాకు ఈ అవకాశం ఇచ్చిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేకల దాస్, బండారి రాందాస్, మంగు శ్రీనివాసరావు, కట్కూరి నరసింహారావు, ఈ జగదీష్, మేకల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

## బోడుప్పల్ లో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

## హాజరైన మంద సంజీవరెడ్డి





**తెలంగాణ ముచ్చట్లు :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలు సాయి మారుతీ నగర్ , సాయి భవాని నగర్ , తిరుమల మెడోస్ , గాయత్రి నగర్, జ్యోతి నగర్, ఈస్ట్ బాలాజీ హిల్స్ లలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి బోడుప్పల్ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ మంద సంజీవరెడ్డి మాజీ కార్పొరేటర్లతో మరియు కాలనీవాసులతోకలిసి హాజరైనారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ సీతారామ చంద్రుల అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ ముచ్చట్లు :** :వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే రీతిలో శనివారం రోజున కొన్ని వీడియోలను వైరల్ చేస్తూ తప్పుడు ప్రచారం చేసిన కొంతమంది వ్యక్తులపై పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ అసత్య ఆరోపణలు,అసభ్య వీడియోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా తప్పుడు ప్రచారం చేసుకుంటూ రాజకీయ లబ్ధి కోసం ఎమ్మెల్యేను,కాంగ్రెస్ పార్టీని అవమానపరిచిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజా నాయకుడు,శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నిరంతరం పేద ప్రజల కోసం ఈ ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న తరుణంలో కొంతమంది ఓర్వలేని బిఆర్ఎస్ నాయకులు 10 సంవత్సరాలు ఏమీ చేయని నాయకులు నేడు ప్రజా ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. గత పది సంవత్సరాలు ఈ పేద ప్రజలకు మీరు చేసేది ఏమి లేక ఈ ప్రజలే మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టారని గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో తిరిగి అదే రిపీట్ అవుతుందన్న భయంతో ఈరకమైన ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులను సూటిగా హెచ్చరిస్తున్న మీరు చేసిన అభివృద్ధి ఏంటో మేము చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుసని,రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని,మేము వచ్చిన 15 నెలలోనే అనేక సంక్షేమ పథకాలు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు, రైతు రుణమాఫీ,రైతుబంధు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు,చదువుకున్న యువతీ, యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఏదైతే అవసరాలు ఉంటే అవసరాలు తీర్చే విధంగా పని చేస్తున్నాడని తెలిపారు. శనివారం జరిగిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం సందర్భంగా ప్రజలతో,పార్టీ కార్యకర్తలు,శ్రేణులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ సమావేశాన్ని కొంతమంది టిఆర్ఎస్ నాయకులు ఆ వీడియోలు తీసి లేనిపోని ఆరోపణలు చేసుకుంటూ సోషల్ మీడియాలో కొన్ని యూట్యూబ్ చానల్లో వేరే విధంగా ప్రచారం చేయడం జరిగిందని,ఇవన్నీ కూడా ప్రజలకు గమనిస్తూ ఉన్నారని అన్నారు. గతంలో గులాబీ చొక్కా వేసుకున్న వారికే సంక్షేమ పథకాలు ఇచ్చేది. కానీ ప్రజల నాయకుడు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేస్తున్న ఎమ్మెల్యేను అవమానపరచడం సరికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు,ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ దారం పూర్ణ చందర్,పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కూసం రామచందర్,పర్వతగిరి మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర,పర్వతగిరి మహిళా నాయకురాలు మాసాని సువార్త,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ,యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు గొడుగు వినయ్, కొమ్ము రమేష్,వంగసాయి,బొట్ల వెంకన్న,ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం





**తెలంగాణ ముచ్చట్లు :** :శ్రీరాముని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు. ఆదివారం శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా వర్దన్నపేట పట్టణంలోని శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి కేంద్ర ఖాదీ,చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరయ్యారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనాలు పొందారు. ఈ సందర్భంగా నిర్వాహకులు,అర్చకులు ఈగ మల్లేశంను శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో సిలువేరు కుమారస్వామి,అనిమిరెడ్డి నారాయణ రెడ్డి, తుమ్మల యాకయ్య,సమ్మెట శ్రీనివాస్,పెద్దూరి సంజీవ రావు,డి శ్రీనివాస్ రెడ్డి,కరిమిల్ల సంపత్ రావు,అన్నమనేని దేవేందర్ రావు,పెద్దూరి రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లును పార్లమెంటులో ఆమో దించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం

### డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి

### సన్నబియ్యానికి చట్టబద్ధత కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**తెలంగాణ ముచ్చట్లు :** :కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును పార్లమెంటులో అమోదించాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి అన్నారు. ఆదివారం వర్దన్నపేట పట్టణంలో డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కంజర్ల సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీకి చట్టబద్ధత కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి కేంద్ర ప్రభుత్వం ఒక రూపాయి తీసుకుంటే మళ్లీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది 42 పైసలు అంటే కేంద్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్రానికి 58 పైసలు నష్టమేనని, అలాంటిది రాష్ట్రానికి సన్నబియ్యానికి కేంద్రం ఇచ్చినట్టు ఎలా అవుతుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెప్పకుండా రేషన్ షాప్ లో మోదీ ఫోటో పెట్టడం చట్ట వ్యతిరేకమని కడారిగూడెం గ్రామంలో బీజేపీ నాయకులు మోడీ ఫోటోతో ఉన్న ఫ్లెక్సీని రేషన్ షాప్ వద్ద ఏర్పాటు చేయడం సరైంది కాదని సూచించారు. దశాబ్ద కాలం నుండి బీసీలు చట్టసభల్లో రిజర్వేషన్ లేక అన్యాయానికి గురి అవుతున్నారని,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదింపజేసి పార్లమెంట్ కు పంపిస్తే పార్లమెంట్ లో జాప్యం చేయడం తగదని అన్నారు. 56% ఉన్న బీసీలకు 42 శాతం విద్యా, ఉద్యోగాలు రాజకీయాలలో రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. దీనికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీజేపీ ఎమ్మెల్యేలు ఎనిమిది మంది, బీజేపీ ఎంపీలు ఎనిమిది మంది ఇద్దరు కేంద్రమంత్రులు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ ఒక బీసీ అని బీసీల బాధ అర్థం చేసుకోవాలని మోడీని కోరుతున్నామన్నారు. బీసీ బిల్లు పెట్టకపోతే తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో 2028 లో వచ్చే ఎన్నికల్లో బీసీలు బుద్ధి చెప్పక తప్పదని జోస్యం చెప్పారు. సన్న బియ్యంకు కేంద్రం ఎక్కువ నిధులు ఇస్తే మరి బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎందుకు సన్నబియ్యం పంపిణీ చేయట్లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు చల్ల మిథున్,మునిగాల అరుణ్, చిన్నపెల్లి బాబు,కొండేటి రామచంద్రు,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
సోమవారం 7-04- 2024


# సినిమా



## శ్రీలీలతో అభిమానుల అనుచిత ప్రవర్తన..

ఈ మధ్యన తెలుగులో వరుసగా అపజయాలు ఎదుర్కొంటోంది స్టార్ హీరోయిన్ శ్రీలీల. అందుకే గతేడాది గుంటూరు కారం సినిమా తర్వాత భారీ గ్యాప్ తీసుకుంది. పుష్ప 2లో కిస్సిక్ అంటూ స్పెషల్ సాంగ్ మాత్రమే చేసింది. ఇక ఇటీవల శ్రీలీల నటించిన మరో సినిమా రాబిన్ హుడ్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. వెంకీ కుడుముల తెరకెక్కించిన ఈ మూవీలో యూత్ స్టార్ నితిన్ హీరోగా నటించాడు. ఉగాది కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ ఆడియెన్స్ ను నిరాశపర్చింది. దీంతో శ్రీలీల ఖాతాలో మరో ఫ్లాఫ్ మూవీ పడింది. అయితే ఈ బ్యూటీ క్రేజ్ మాత్రం అసలు తగ్గడం లేదు. ఇప్పటికీ ఈ ముద్దుగుమ్మ చేతిలో పలు టాలీవుడ్ ప్రాజెక్టులు ఉన్నాయి. వీటితో పాటు ఇప్పుడు బాలీవుడ్ లోనూ ఎంట్రీ ఇస్తోంది యంగ్ సెన్సేషన్. హ్యాండ్సమ్ అండ్ రొమాంటిక్ హీరో కార్తీక్ ఆర్యన్ తో కలిసి ఓ లవ్ స్టోరీ లో నటిస్తోంది. అనురాగ్ బసు తెరకెక్కిస్తోన్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. కాగా ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా నిర్వహించిన ఓ కార్యక్రమానికి హీరో కార్తీక ఆర్యన్, శ్రీలీల హాజరయ్యారు. అయితే స్టేజ్ దగ్గరకు వెళుతున్న సమయంలో కొందరు ఆకతాయిలు శ్రీలీలను పట్టి లాగేశారు. అయితే సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే స్పందించి నటిని స్టేజ్ దగ్గరకు తీసుకొచ్చారు. అందరూ చూస్తుండగానే అభిమానులు ఇలా చేయడంతో శ్రీలీల షాక్ లో మునిగిపోయింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. ఈ వీడియో చూసిన శ్రీలీల అభిమానులు బాగా ఫీలవుతున్నారు. మరీ ఇలా ప్రవర్తిస్తున్నారేంట్రా అని ఆకతాయిలపై మండిపడుతున్నారు. ఇదిలా ఉంటే కార్తీక్ ఆర్యన్ తో శ్రీలీల డేటింగ్ చేస్తోందంటూ కొన్నిరోజుల నుంచి రూమర్స్ వస్తున్నాయి. అందుకు తగ్గట్టుగానే తన కోడలు డాక్టరయితే బాగుంటుందని కార్తీక్ ఆర్యన్ తల్లి ఓ సందర్భంలో చెప్పడం ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది. అయితే ఇవన్నీ సినిమాపై బజ్ క్రియేట్ చేసేందుకేనని కొందరు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.



## వేసవిలోనూ టీ తాగుతున్నారా.. ఏమౌతుందో తెలుసా..?



చలికాలంలో ఉదయం వేడివేడి టీ తాగడం ఎంతో సుఖమయంగా అనిపిస్తుంది. కానీ అదే అలవాటు వేసవిలో కొనసాగిస్తే ఆరోగ్యానికి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. టీ లో ఉండే కొన్ని పదార్థాలు వేసవిలో శరీరానికి భిన్నంగా ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా కెఫీన్, టానిన్ వంటి రసాయనాలు వేసవి వేడిలో శరీరంపై తక్కువ కాదు.. భారీగా ప్రభావం చూపిస్తాయి. ఇప్పుడు ఆ ప్రభావాలేంటో ఒక్కొక్కటిగా తెలుసుకుందాం.వేసవిలో మన శరీరంలో నీరు చెమట రూపంలో విరివిగా బయటకు వెళ్లిపోతుంది. అలాంటప్పుడు మనం తీసుకునే ద్రవ పదార్థాలు శరీరానికి చల్లదనం కలిగించేలా ఉండాలి. కానీ టీ లో ఉండే కెఫీన్ మూత్ర విసర్జనను పెంచుతుంది. అంటే మన శరీరంలోని నీరు ఇంకా ఎక్కువగా బయటకు పోతుంది. దీని వల్ల త్వరగా నీరు తగ్గి డీహైడ్రేషన్ సమస్య వస్తుంది.

వేసవిలో ఎక్కువ వేడి కారణంగా జీర్ణవ్యవస్థ మందగిస్తుంటుంది. అయితే టీ లో ఉండే టానిన్ అనే పదార్థం కడుపులో యాసిడ్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది ఎసిడిటీ, కడుపు మంట, ఉబ్బసం వంటి సమస్యలకు కారణమవుతుంది.కెఫీన్ నర్వస్ సిస్టమ్‌ను ఉత్తేజితంగా ఉంచుతుంది. వేసవిలో హీటు వల్లే మనకు నిద్ర సరిగ్గా పట్టదు. ఈ పరిస్థితిలో టీ తాగితే నిద్ర మరింత భంగం కలుగుతుంది. దీన్ని కారణంగా అలసట, మానసిక ఒత్తిడి పెరిగే అవకాశం ఉంటుంది.టీ లోని కెఫీన్ శరీరంలోని తేమను తగ్గిస్తుంది. వేసవిలో సూర్యరశ్మి వల్లే చర్మం పొడి అవుతుంది. టీ తాగడం దీనిపై మరింత ప్రభావం చూపిస్తుంది. దీని ఫలితంగా చర్మం పొడిబారి పగలడం, దురద వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

వేసవిలో వేడి కారణంగా గుండె వేగం సహజంగానే కొంచెం పెరుగుతుంది. కానీ టీ లోని కెఫీన్ గుండె స్పందనను ఇంకా ఎక్కువ చేస్తుంది. ఇది కొన్ని సందర్భాల్లో గుండె సమస్యలకు దారి తీసే ప్రమాదం కూడా కలదు.

టీ లో ఉండే ఆక్సలేట్స్ అనే పదార్థాలు వేసవిలో డీహైడ్రేషన్ ఉన్నప్పుడు కిడ్నీలో రాళ్ళు ఏర్పడేలా చేస్తాయి. నీరు తక్కువగా తాగడం, పైగా టీ తాగడం కలిస్తే ఈ సమస్య తీవ్రంగా అవుతుంది. వేసవిలో నీరు తక్కువగా తాగడం వల్లే మలబద్ధకం రావచ్చు. టీ లో ఉండే టానిన్ దీనిని మరింత పెంచుతుంది. గర్భిణీలు, వృద్ధులు ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కొంటారు.కఫీన్ మనస్సును ఉల్లాసంగా చేసేలా కనిపించినా వేసవిలో ఇది ఆందోళనను మరింతగా పెంచుతుంది. వేసవి వేడి వాతావరణం వల్లే మనస్సు అసహనంగా ఉంటుంది. టీ తాగడం వల్ల ఆ అసహనం మరింతగా పెరిగే అవకాశం ఉంది. వేసవిలో ఆరోగ్యంగా ఉండాలంటే టీ లాంటి వేడి పానీయాలను పరిమితంగా తీసుకోవడం మంచిది. టీని ఎక్కువగా విరామం లేకుండా తాగడం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. దాంతో పాటు రోజుకు కనీసం 3 నుంచి 4 లీటర్ల నీరు తాగడం, మజ్జిగ, కొబ్బరి నీరు, లెమన్ జ్యూస్ లాంటి పానీయాలను తీసుకోవడం వల్ల శరీరం చల్లగా, ఆరోగ్యంగా ఉంటుంది.

## ఒక్క ఏడాదిలోనే ట్రంప్ ఆస్తి డబుల్..! ఇది ఎలా సాధ్యమైందంటే..?



ఏడాది క్రితం అనేక చట్టపరమైన కేసులను ఎదుర్కొంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 2025 ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో 5.1 బిలియన్ డాలర్ల నికర విలువతో 700వ స్థానాన్ని దక్కించుకున్నారు. ఆయనతో పాటు మరికొంత మంది కూడా అంతే ఆస్తులతో 700వ స్థానంలో ఉన్నారు. అయితే పన్నెండు నెలల క్రితం ట్రంప్‌కు ఇంత సంపద లేదు. ఫోర్బ్స్ ప్రకారం, గత 12 నెలల్లో ఆయన తన సంపదను రెట్టింపు చేసుకున్నారు. 2024లో ట్రంప్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అప్పుల కోసం తన ఆస్తుల నికర విలువను పెంచి చూపించారంటూ ఆయన ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ కేసులో న్యూయార్క్ కోర్టు ట్రంప్ ఆస్తుల జప్తు కూడా ఆదేశించింది. అందులో ఆయన ఐకానిక్ 40 వాల్ స్ట్రీట్ భవనం కూడా ఉంది. దీంతో ట్రంప్ ఆర్థిక భవిష్యత్తు అనిశ్చితంగా అనిపించింది. కానీ ట్రంప్ ప్రతిఘటించారు.ఆస్తుల జప్తును నివారించడానికి అవసరమైన బాండ్ మొత్తాన్ని 454 మిలియన్ డాలర్ల నుంచి 175 మిలియన్ డాలర్లకు తగ్గించే విధంగా అతని న్యాయ బృందం కోర్టును ఒప్పించింది. తద్వారా పరిస్థితులను మార్చుకోవడానికి ట్రంప్‌కు సమయం దొరికింది. వెంటనే ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్, ట్రూత్ సోషల్ మాతృ సంస్థను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. గణనీయమైన నష్టాలు ఉన్నప్పటికీ, షేర్ విలువ పెరిగింది. స్టాక్ 72 శాతం క్షీణించినప్పటికీ, మార్చి 2025 నాటికి ట్రంప్ ఇప్పటికీ 2.6 బిలియన్ డాలర్ల వాటాను కలిగి ఉన్నారు. ఇది ఆయన సంపద పెరుగుదలకు దోహదపడింది. అలాగే 2024 అక్టోబర్‌లో ట్రంప్ వరల్డ్ లిబర్టీ ఫైనాన్షియల్ అనే క్రిప్టో ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. ఇది అనుభవం లేని పెట్టుబడిదారులను లక్ష్యంగా చేసుకుంది. ప్రారంభంలో అస్పష్టంగా ఉన్నప్పటికీ, ట్రంప్ అధ్యక్ష ఎన్నికల విజయం తర్వాత క్రిప్టో వ్యవస్థాపకుడు జస్టిన్ సన్ నుండి వచ్చిన హైప్‌తో ఈ ప్రాజెక్ట్ విలువ పెరిగింది.

ఈ వెంచర్ చివరికి ట్రంప్ సంపదకు 245 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని జోడించింది. ట్రంప్ అక్కడితో ఆగలేదు. డిజిటల్ టోకెన్ %మి=ఖవీూ%ని ఆయన ఆవిష్కరించారు. ఇది సూపర్ సక్సెస్ అయింది. 350 మిలియన్ డాలర్లు ఆర్జించింది. 2024 చివరి నాటికి, ట్రంప్ క్రిప్టోకరెన్సీ వెంచర్లు అతనికి దాదాపు 800 మిలియన్ డాలర్ల ఆదాయం అందించినట్లు అంచనా. దీనితో ట్రంప్ క్రిప్టో కింగ్‌గా మారారు. ఇలా ట్రంప్ తన వ్యాపార తెలివి తేటలతో ఏడాదిలో తన సంపదను రెట్టింపు చేసుకున్నారు. ఫోర్బ్స్ 2025 బిలియనీర్ల జాబితాలో రికార్డు స్థాయిలో 3,028 మంది బిలియనీర్లు ఉన్నారు. వీరి మొత్తం నికర విలువ 16.1 ట్రిలియన్ డాలర్లు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు, ఆయన సన్నిహిత సలహాదారు ఎలోన్ మస్క్ తో పోలిస్తే ట్రంప్ సంపద ఇప్పటికీ చాలా తక్కువ. 342 బిలియన్ డాలర్ల సంపదతో మస్క్ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు.

## ఎట్టకేలకు మౌనం వీడిన మిస్టర్ కూల్..

ఐపీఎల్ 2025 సీజన్ మొదలైంది. అయితే, చెన్నై ఫ్యాన్స్‌ను మాత్రం ఓ ప్రశ్న ఎప్పటి నుంచే వేధిస్తోంది. ఈ సీజన్ తర్వాత ఎంఎస్ ధోని రిటైర్ అవుతాడా? గత 2-3 సీజన్లలో ధోని మోకాలి సమస్యలు, పదే పదే బ్యాటింగ్‌కు ఆలస్యంగా రావడం, వయస్సు పెరుగుతున్న కారణంగా ఈ ప్రశ్న నిరంతరం తలెత్తుతోంది. ఇటువంటి పరిస్థితిలో ఐపీఎల్ 2025 తర్వాత ధోనీ ఏం చేస్తాడోనని అంతా ఆలోచిస్తున్నారు. కానీ ఈలోగా, రిటైర్మెంట్ గురించి ధోని నుంచి ఒక కొత్త ప్రకటన కూడా వెలువడింది. ఇది అభిమానులకు కొంత ఉపశమనం కలిగించవచ్చు. తన శరీరం ఈ నిర్ణయం తీసుకుంటుందని, దీనికి తనకు ఇంకా 10 నెలల సమయం ఉ ందంటూ ధోని చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ 2025లో ఏప్రిల్ 5వ తేదీ శనివారం చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్ సందర్భంగా, అందరి మనస్సులో మెదిలిన ఏకైక ప్రశ్న ఇదే. ఎందుకంటే ఈ మ్యాచ్ కోసం ధోని తల్లిదండ్రులు కూడా చేపాక్ స్టేడియానికి చేరుకున్నారు. ధోని కెరీర్ మొత్తంలో అతని తల్లిదండ్రులు అతని మ్యాచ్ చూడటానికి స్టేడియానికి రావడం ఇదే మొదటిసారి. ఇటువంటి పరిస్థితిలో, ఇది అతని చివరి మ్యాచ్ కావచ్చు అనే భయం అభిమానుల మనస్సులలో నెలకొంది.నిర్ణయానికి మరో 10 నెలలు..అయితే, అభిమానులు భయపడినట్లు జరగలేదు. ఆ మ్యాచ్ ముగిసిన ఒక రోజు తర్వాత ధోని నుంచి కీలక ప్రకటన వచ్చింది. అందులో రిటైర్మెంట్ ప్రశ్నకు ధోని సమాధానమిచ్చాడు. యూట్యూబర్ రాజ్ షమానీ పాడ్‌కాస్ట్‌లో ధోని మాట్లాడుతూ.. తాను దీని గురించి ఆలోచించడం లేదని చెప్పుకొచ్చాడు. 'ఇప్పుడు కాదు. నేను ఇప్పటికీ ఐపీఎల్ ఆడుతున్నాను. నాకు ఇప్పుడు 43 సంవత్సరాలు, ఈ జులైలో నాకు 44 సంవత్సరాలు వస్తాయి. 10 నెలల తర్వాత నిర్ణయం తీసుకుంటా" అని తెలిపాడు. "నేను మరో సంవత్సరం ఆడాలా వద్దా అని నిర్ణయించుకోవడానికి నాకు 10 నెలల సమయం ఉంది. నేను ప్రస్తుతానికి ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు. ఆడగలనా లేదా అని శరీరమే నిర్ణయిస్తుంది" అంటూ ధోని అన్నాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in